విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

రూ.12 లక్షల విలువ చేసే ఎర్రచందనం దుంగలు పట్టివేత

విశాలాంధ్ర - కలువాయి :కడప జిల్లా చిట్వేల్ రేంజ్ కోడూరు బీట్ పెర్లకుంట, మామిడికొన ప్రదేశాల నుంచి దాదాపు పది కిలోమీటర్లు దూరం నుంచి కలువాయి మండలం కోటూరుపల్లి చెరువు,ఎర్రకాలువ పరిసర ప్రాంతాల్లో ఎర్రచందనం దుంగలను డంపింగ్ చేస్తున్నారని ఫారెస్ట్ అధికారులకు ముందస్తు సమాచారం అందడంతో ఆ ఏరియాని నిఘాలో ఉంచగా నిన్నటి రాత్రి సుమారు 9 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను డంపింగ్ చేస్తూ ఉండటం గమనించి ఫారెస్ట్ అధికారులు వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా వారు తిరిగి అధికారులపై రాళ్లతో దాడి చేశారు. సుమారు రెండు కిలోమీటర్లు వెంబడించిన తర్వాత వారు తప్పించుకున్నారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవీంద్ర బాబు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మస్తాన్, స్క్వాడ్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఫారెస్ట్ బీట్ అధికారులు శ్రీనివాసులు, ఫరీద్, ప్రొటెక్షన్ వాచర్స్ ఆ ఏరియా మొత్తం గాలించగా పది ఎర్రచందనం దుంగలను గుర్తించి, కోటూరుపల్లి గ్రామస్తులను పిలిచి పరిశీలించి ఆదురుపల్లి గోడౌన్ కు తరలించి కొలతలు తీసుకోగా 348.60 కేజీల బరువు వుండి సుమారు రూ". 12,80,000 విలువ చేస్తాయని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

డీకేడబ్ల్యూ మహిళా కళాశాలకు న్యాక్ ఏ-గ్రేడ్ గుర్తింపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని డీకే డబ్ల్యూ ప్రభుత్వ మహిళా కళాశాలకు న్యాక్ (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్, బెంగళూరు) గుర్తింపు లభించినట్లు డాక్టర్ డి. గిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో కళాశాలకు ఏ-గ్రేడ్ న్యాక్ గుర్తింపు రావడానికి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల సహకారంతో ఈ గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని అవార్డులు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలకు విరివిగా రుణాలు మంజూరు చేసి, జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని తిక్కన భవన ప్రాంగణంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం కలెక్టర్ చక్రధర్ బాబు అధ్యక్షతన జరిగింది. తొలుత లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బ్యాంకుల కార్యకలాపాలని వివరిస్తూ, జిల్లాలో వివిధ బ్యాంకు లకు సంబంధించి మొత్తం 385 బ్యాంకు బ్రాంచ్ లు పనిచేస్తున్నాయని, గ్రామీణ ప్రాంతంలో 144 బ్రాంచ్ లు, సెమీ అర్బన్ ప్రాంతంలో 102, అర్బన్ ప్రాంతంలో 139 బ్యాంకు బ్రాంచ్ లు పనిచేస్తున్నాయని, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి, ఆయా బ్యాంకుల వారీగా, బ్రాంచ్ ల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను, సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు పథకంలో బ్యాంకులు తప్పనిసరిగా భాగస్వాములై ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో కృషి చేయాలన్నారు. ఇంటి నిర్మాణాలు వేగవంతం చేసేలా పొదుపు సంఘాల్లోని మహిళలకు వడ్డీ లేని రూ 35000 రుణాన్ని అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. ఏప్రిల్ 15 నాటికి సుమారు పదివేల ఇళ్లను పూర్తి చేయలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, ఇందుకు బ్యాంకర్లందరూ సహకరించి లబ్ధిదారులకు రుణా లు మంజూరు చేయాలని కోరారు. రైతులకు లబ్ధిచేకూరేలా విరివిగా ఈ వ్యవసాయ సీజన్లో పంట రుణాలు అందించాలని సూచించారు. ముద్ర, టిడ్కో గృహాలకు రుణాలు, వ్యవసాయ, విద్య, ఎం.ఎస్.ఎం.ఇ, తదితర రుణాల మంజూరులో లక్ష్య సాధనలో కొన్ని బ్యాంకులు వెనుకబడి ఉన్నాయని, సంబంధిత బ్యాంకులు త్వరగా నిర్దేశిం చిన లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఏజిఎం హనుమ కుమారి, నాబార్డు డిడిఎం రవి సింగ్, మెప్మా పిడి రవీంద్ర బాబు, జిల్లా వ్యవసా య శాఖ అధికారి సుధాకర్ రాజు, మత్స్య, పశుసంవర్ధక శాఖ శాఖ జేడిలు నాగేశ్వరరావు, మహేశ్వరుడు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, ఏపీ ఎంఐపి పిడి శ్రీనివాసరావు, ఎన్డిసిసి బ్యాంకు సిఈఓ శంకర బాబు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి: ఆర్డిఓ

విశాలాంధ్ర-బిట్రగుంట:నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా బోగోలులో నిర్మిస్తున్న జగనన్న శాశ్వత గృహాలను మంగళ వారం కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి శీనానాయక్ తనిఖీ చేశారు. బోగోలు, బేతనిపేట లేబెట్ల లో నిర్మిస్తున్న గృహాల లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలలో వేగం పెంచాలని ముఖ్యంగా స్లాబ్ పూర్తయిన ఇండ్లపై దృష్టిసారించి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. పూర్తయిన ఇండ్లకు వెంటనే విద్యుత్ సౌకర్యం, మౌలిక వసతులు కల్పించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహాల్దారు లక్ష్మీనారాయణ , ఎంపీడీవో గోవిందరావు, గృహనిర్మాణ శాఖ ఏఈ వెంకటయ్య, సచివాలయ ఇంజనీరింగ్ సహాయకుడు అజయ్ వీఆర్వో కిరణ్ ఉన్నారు.

న్యాక్ గుర్తింపు దిశగా వి ఎస్‌యూ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కాకుటూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ న్యాక్ గుర్తింపు కోసం స్వీయ అధ్యయన నివేదిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.యం.సుందరవల్లి చే ప్రతిపాదనలు పంపించారని అంతర్గత నాణ్యత హామీ సెల్ డైరెక్టర్ ఆచార్య అందే ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం యూజీసీ గుర్తింపు పొందిన తరువాత, పురోగతిని సాధించే క్రమంగా న్యాక్ అక్రిడిటేషన్ వెళ్లిందని విశ్వవిద్యాలయానికి మంచి గ్రేడ్ ని సాధించాలని న్యాక్ గుర్తింపు కోసం పని చేసిన రిజిస్ట్రార్ ఆచార్య పి.రామ చంద్రా రెడ్డి, అంతర్గత నాణ్యత హామీ సెల్ డైరెక్టర్ ఆచార్య అందే ప్రసాద్‌కు, అసిస్టెంట్ డైరెక్టర్ డా సి హెచ్.వెంకట్రాయులుకి, డాఎం ఉస్సేన య్యకి బోధన, బోధనేతర సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలి యజేశారు.

మండలి కృష్ణారావు పై ఆరోపణలు నిరూపిస్తే రివార్డు

- లారీ అసోసియేషన్ నేతలు వెల్లడి

విశాలాంధ్ర - కావలి : నిజాయితీ పరుడైన కావలి లారీ అసోసి యేషన్ అధ్యక్షులు మండలి కృష్ణా రావు పై జగనన్న కాలనీ గృహాలను నిర్మించే కాంట్రాక్టర్ వెంకట్రావు ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని,ఈ ఆరోపణలు రుజువు చేస్తే ఐదు లక్షల రూపాయల రివార్డు ప్రకటిస్తామని కావలి లారీ అసోసియేషన్ నేతలు పేర్కొన్నారు. మంగళవారం కావలి లారీ అసోసియేషన్ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులకు వచ్చిన నగదును కాంట్రాక్టర్లకు చెల్లించడం జరిగిందని ఆధారాలు చూపించారు. కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని అన్నారు. కృష్ణారావు పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రివార్డును ఇస్తామని, అలా నిరూపించలేకపోతే కృష్ణారావుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని తేలిగ్గా వదలబోమని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా కృష్ణారావు అంటే ఏంటో కావలి పట్టణానికి తెలుసని, ఇలాంటి అభియోగాలు మోపడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

మాలకొండ లక్ష్మీ నరసింహం స్వామి ఆలయ చైర్మన్ పదవీ బీసీలకు కేటాయించాలి

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు నియోజకవర్గంలోని వలేటివారిపాలెం మండలం పరిధిలో ఉన్నటువంటి మాలకొండ లోని మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం దేవస్థానమునకు ట్రస్ట్ చైర్మన్‌గా బీసీలకు కేటాయించాలని బిజేపీ పట్టణాధ్యక్షులు పివి రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీల మీద కపట ప్రేమ చూపిస్తూ వారి ఓట్లను లాక్కుంటూ అధికారంలోకి వస్తుందే తప్ప బీసీలకు నామినేటెడ్ పదవీలు మాత్రం ఇవ్వటంలేదని వాపోయారు. మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ గా బీసీలకు ఎందుకు కేటాయించడం లేదని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం కూడా తెలుగుదేశం పార్టీ బీసీలకు రెండుసార్లు చైర్మన్ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి గత ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ బీసీలపై ప్రేమ ఉండి బీసీలపై గౌరవం ఉండి చైర్మన్ పదవి గత ప్రభుత్వంలో ఇచ్చారన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం , గౌరవ శాసన సభ్యులు బీసీలకు చైర్మన్ పదవి కేటాయించాలన్నారు. బిసీలకు చైర్మన్ పదవి కేటాయించి వైసీపీ బీసీల పై ఉన్న ప్రేమను , నమ్మకం నిరూపించు కోవాలన్నారు.

కావలి ప్రజలకు క్షోభ నుంచి విముక్తి కల్పించండి

మంత్రి కాకాణి కి కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వినతి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని వెంగళ రావు నగర్, తుఫాన్ నగర్, ఇందిరా నగర్, జనతా పేట, వైకుంఠ పురం తదితర ప్రాంతా ల్లో సుమారు 7 వేల మందికి చెందిన తరతరాల నివాస గృహాలను, ఇంటి ఆస్తులను 2018 లో అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం నిషేధిత భూముల జాబితాలో పెట్టి కావలి ప్రజలను క్షోభ కు గురిచేస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి మంగళవారం విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2018 నుంచి పిల్లలు చదువులకు, పెళ్లిళ్లకు, ఇతర ఆర్థిక అవసరాలకు వాటిని అమ్మకాలు చేయాలన్నా, అప్పులు తీసుకోవాలన్నా, ఆస్తులు పంచుకోవాలన్నా రిజిస్ట్రేషన్లు కావడం లేదని, దీనిపై కావలి పట్టణ ప్రజలు ఎంత మంది అధికారులకు ఎన్ని రకాల అర్జీలు ఇస్తు న్నా, సమస్య పరిష్కారం కావడం లేదని తెలిపారు. తాత ముత్తాతలకు చెందిన తరతరాల ఆస్తుల యజమాను లైనప్పటికీ, 2018 లో చంద్రబాబు ప్రభుత్వం చేసిన దాష్టికం వల్ల ప్రజలు అనేక రకాలుగా మానసిక క్షోభ కు గురౌతు న్నారన్నారు. కావలి పట్టణ ప్రజల ఇళ్లు, నివాస గృహాలు, ఇంటి స్థలాలు తదితర ఆస్తులను నిషేధిత జాబితాలో నుంచి తొలిగించి, వారి కుటుంబాల్లో సంతోషం నింపాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి ని శ్రద్ధగా విన్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సత్వరమే సమస్య ను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

నేడు టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు: టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు , టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు , కందుకూరు నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచన లతో బుధవారం ఉదయం 8 గంటలకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ కర్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణాధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికో టిడిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అచ్చన్న మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కావలి : కడప జిల్లా పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ అచ్చన్న మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ఆరుమ్ముల సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కావలి ఆర్డీవో కార్యాలయంలోని డిఏఓ కు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత దళిత అధికారులపై దాడులు పెరిగాయన్నారు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో 40వ జాతీయ రహదారిపై అచ్చన్న మృత దేహం కుళ్ళిన స్థితిలో ఉండటం దయనీయమన్నారు. తోటి సహ ఉద్యోగులు చిత్ర హింసలకు గురి చేసి అత్యంత దారుణంగా చంపివేశారన్నారు. ఫిర్యాదు చేసినా పట్టించు కోని అధికారుల నిర్లక్ష్య వైఖరే అచ్చన్న మృతికి దారి తీసిందన్నారు. రాష్ట్రంలో దళితులపై దమన కాండ హద్దు లేకుం డా సాగుతుందని, దళితులపై దాడులు, హత్యలు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల బనాయింపు, వేదింపులు జరుగుతున్నాయన్నారు. వీటిని భరించలేక బాధితులు బలవన్మరణంకు పాల్పడుతున్నారన్నారు. తీవ్ర మానసిక క్షోభతో ప్రాణాలు విడుస్తున్నారన్నారు. వైసిపి పాలనలో దళితులపై జరుగుతున్న అకృత్యాలు పరాకాష్టకు చేరుకున్నాయన్నారు. డాక్టర్ అచ్చన్న మృతికి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, డాక్టర్ మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

ప్రతి పేదవాడికి వైద్యం అందించడమే లక్ష్యం: డిసిహెచ్ఎస్

విశాలాంధ్ర- ఉదయగిరి: ప్రభుత్వ వైద్య శాలలలో ప్రతి పేదవాడికి వైద్యం అందించే లక్ష్యంతో డాక్టర్లు సిబ్బంది పనిచేయాలని వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి రమేష్ నాథ్ పేర్కొ న్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో ఇద్దరూ గైనకాలజిస్టు అనిస్థీషియా పంటి డాక్టర్లు ఉన్నారు. త్వరలో ఆర్తో వేదిక్ డాక్టర్ నియమిస్తామన్నారు. ప్రస్తుతానికి ప్రభుత్వ చొరవతో సిబ్బంది కొరత తీరిపోయిందన్నారు. ఓపి గర్భ నిర్ధారణ స్కానింగ్ రక్త పరీక్షలు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలో పెద్ద ఆపరేషన్లు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేపడతామన్నారు. ప్రస్తుతం సాధారణ కాన్పులు చేపడుతున్నామని అన్నారు. వైద్యులు కలిసి కట్టుగా పనిచేసే ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. డాక్టర్ ఠాగూర్ పై పలు ఆరోపణలు రావడంతో పాటు స్థానిక వైద్యశాల ఆవరణలో సిబ్బంది నిరసన వ్యక్తం చేయడంతో అతనిని డిడిఓ పదవి నుంచి తొలగిం చామన్నారు. అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ ఠాగూర్ పలు ఆరోపణల దృష్ట్యా డిడిఓ నుంచి తొలగిస్తున్నామన్నారు. ఆయన తనిఖీ చేశారు. మొదటగా రికార్డులు పరిశీలించి అనంతరం ఫార్మసిస్ట్ విభా గాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో కలియతిరిగి అక్కడి విధులు నిర్వహిస్తున్న వైద్యు లను సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం

విశాలాంధ్ర-ముత్తుకూరు: కార్మిక సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైసిపిటీయుసి జిల్లా అధ్యక్షులు నడవడి ముత్యం గౌడ్ తెలిపారు. వైసిపి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఏర్పాటయ్యి 12వ సంవత్సరం అయిన సందర్భంగా ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ నందు మంగళవారం కార్మిక పథకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడు ఏ ప్రభుత్వం చేయని విధంగా కార్మిక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని తెలిపారు. అసంఘటిత రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తాము పోరాటం చేసి వారి సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అండగా ఉంటూ వారి వేతనాలు, జీతాలు కూడా పెరిగేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. తాను కార్మికుల సమస్యలపై పోరాటం చేసే క్రమంలో తమ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి వైసిపి నాయకుల సలహాలు సూచనలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైసిపీ ట్రేడ్ యూనియన్ సభ్యత్వాన్ని జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయి లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ట్రేడ్ యూనియన్ వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, ముత్తుకూరువైసీపీ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ఆటో కార్మిక యూనియన్ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

సంయుక్త ఆధ్వర్యంలో చిన్నారికి పుట్టినరోజు వేడుక

విశాలాంధ్ర - కావలి : పట్టణం లోని సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న దుర్గా పావని అనే చిన్నారి పుట్టినరోజు వేడుకను మంగళవారం సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాం జనేయులు మాట్లా డుతూ ఎస్ఆర్ఐ సామ్ టి సదాఫ్స్ - అముద సదాఫ్స్ దంపతులు దుర్గా పావని సంరక్షణ బాధ్యత తీసుకొని ఉన్నారని తెలిపారు. సంరక్షణ బాధ్యత తీసుకోని అండగా నిలిచిన సామ్ టి సదాఫ్స్ - అముద సదాఫ్స్ దంపతుల లకు ధన్యవాదాలు తెలిపారు. చిన్నారి దుర్గా పావని కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యమ్ వి యన్ ప్రసాద్ రావు, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ కార్యాలయంలో బ్యూటీషియన్ శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ద్వారా అంగన్వాడీ కేంద్రాల ఆధునీకరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏపిలో రూ 38 లక్షలతో 34 అంగన్వాడీ కేంద్రాలకు ఆర్ఓ ప్లాంట్లు,స్మార్ట్, టీవీలు, ట్యాబ్ లు పంపిణీ చేశారు. గొల్లపల్లి అంగన్వాడి కేంద్రం నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్బిఐ చీఫ్ నవీన్ చంద్ర జపర్యావరణ సమతుల్యత మహిళల ఆరోగ్య సంరక్షణ గ్రామీణ అభివృద్ధికి లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పుడూ ప్రధాన భూమిక పోషిస్తుందని చెప్పారు. బ్యాంకు అమరావతి సర్కిల్ చీఫ్ మేనేజర్ నవీన్ చంద్రజ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 38 అంగన్వాడీ కేంద్రాలలో ఎస్బిఐ ద్వారా ఆరో ప్లాంట్లు ట్యాబులు, కబోర్డులు స్మార్ట్ టీవీ లను పంపిణీ చేశారు. నెల్లూరులోని గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రం నుంచి ఈ కార్యక్రమాన్ని చీఫ్ మేనేజర్ నవీన్ చంద్రజ లాంఛనంగా ప్రారంభించారు. బ్యాంకు సామాజిక బాధ్యతలో భాగంగా ఈ ఏడాది విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజినల్ అడ్మినిస్ట్రేషన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వరదరాజన్, నెల్లూరు రీజినల్ మేనేజర్లు శ్రీనివాస్ రావు, లక్ష్మీ, శేషగిరిరావులు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ 41 వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరిలోని బొల్లినేని క్యాంపు కార్యాలయం , తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం కావున బుధవా రం ఉదయం 9గంటలకి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణా రెడ్డి తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ ఆవిర్భావ దినోత్సవానికి మండలం లోని 23 పంచాయతీ ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు,క్లస్టర్ ఇంఛార్జి లు,యూనిట్ ఇంఛార్జి లు,సర్పంచు లు,తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసింది గా ఆయన కోరారు.

నేడు వాహనాల బహిరంగ వేలం

విశాలాంధ్ర - కావలి : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబి) కావలి స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుకున్న, ప్రభుత్వ పరం చేయబడిన 13 వాహనాలకు బుధవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్(ఈఎస్) ఎస్.రవి కుమార్ ఆధ్వర్యంలో కావలి ఎస్ఈబి స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కావలి ఎస్ఈబి సిఐ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు అందరూ ఈ వేలంలో పాల్గొన వచ్చునని తెలిపారు.

మా గురించి మాట్లాడే స్థాయి అనిల్‌కు లేదు

- ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి



విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: వైసీపీ బహిష్కృత ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మంత్రి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ పై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై సంచలన కామెంట్స్ చేశారు. వైసీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనిల్ కుమార్ కు ప్రభుత్వం ఏర్పడగానే మంత్రి పదవి ఇచ్చి గొప్ప పని చేశారని ఎందుకంటే అనిల్ కుమార్‌కు పెద్ద నోరు వుందని మంత్రి పదవి ఇచ్చారని అనిల్ తన గురించి, రామనారాయణ రెడ్డి గురించి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గురించి మాట్లాడుతూ తాము ఓడి పోతామని చెప్పాడని నెల్లూరు జిల్లా లో ఇప్పుడు ఏ నోట విన్నా అనిల్ కుమార్ మాటే వినపడుతోందని ఎందుకంటే అనిల్ ఓడిపోతారని ప్రతి ఒక్కరు అను కుంటు న్నారని ఇలాంటి అనిల్ మేము ఓడిపోతామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. తాను, ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మా ముగ్గురిలో ఎవరు గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ విసిరిన సవాలును మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి స్వీకరించారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చేసిన సవాళ్లు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆనం రామనారాయణరెడ్డి నూటికి నూరుపాళ్ళు ఎమ్మెల్యే గా గెలుస్తారని, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా నూటికి నూట ఒక్క శాతం కచ్చితంగా గెలుస్తారని తాను కూడా ఎమ్మెల్యేగా గెలుస్తానని రాబోయే 2024 ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో అడుగు పెడతామని మేము గెలిస్తే అనిల్ కుమార్ సన్యాసం తీసుకోవాలని అనిల్ కుమార్ గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అనిల్ కుమార్ యాదవ్ కు గట్టి కౌంటర్ ఇస్తూనే అనిల్ సవా లు ను స్వీకరించారు. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనిల్ నీకు నోరు ఉంది కదా అని ఓ అని అరగత ఎన్నికల్లో సింగిల్ డిజిట్ తో గెలిచిన ఎమ్మెల్యే వి నువ్వు.. నేను 36 వేల ఓట్లతో గెలిచానన్నారు. అనిల్ నేను నాలుగు సార్లు ఎమ్మెల్యే అయ్యాను.. నువ్వుఎన్నిసార్లు అయ్యావు?..' అంటూ అంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి కోసం పార్టీ కోసం నేను చేసిన త్యాగాలు చేసిన కష్టం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. జగన్మోహన్ రెడ్డి కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌లోల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అధికారం వదులుకొని రాజశేఖర్ రెడ్డి మీద అభిమానంతో రాజశేఖర్ రెడ్డి కొడుకుగా జగన్మోహన్ రెడ్డిని ఆదరించి జగన్మోహన్ రెడ్డి వెంట నడిస్తే ఇంత కష్టం చేసిన నాకు జగన్మోహన్ రెడ్డి పెట్టిన కిరీటం పార్టీ నుంచి సస్పెండ్ చేయడం, మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ల ఎన్నికల ముందు వరకు జగన్మోహన్ రెడ్డిని నాలుగు సార్లు కలిశాను అన్నారు. ఈ నాలుగు సార్లు కూడా ఉదయగిరి ఎమ్మెల్యే టికెట్ నాకు ఇవ్వనని జగన్మోహన్ రెడ్డి కరాకండిగా చెప్పారు. పార్టీ వేరే ఎవరికో టికెట్ ఇస్తే వారి గెలుపు కోసం నేను కష్టపడి పని చేస్తే నాకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని చెప్పారు. నేను రాజశేఖర్ రెడ్డి బతుకునప్పుడు రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశాను జగన్మోహన్ రెడ్డి వద్ద కూడా రెండుసార్లు పనిచేశాను.. ఇంత అనుభవం ఉన్న నాకు కాకుండా టికెట్టు ఎవరికో ఇస్తాననడం తో జగన్మోహన్ రెడ్డి ఒక మనసు లేని వ్యక్తిగా ప్రజలు అనుకుంటున్నారని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

నేడు టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు: రాష్ట్రంలో ఒక వర్గానికే పరిమితమైన రాజకీయ అధికారాన్ని అన్ని వర్గాలకు చేరువచేసిన మహనీయుడు టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కందుకూరు తెలుగు మహిళా సైన్యం ముప్పరాజు హారిక, బత్తిన ఆదెమ్మ, ముచ్చు లక్ష్మి రాజ్యం, కల్లూరి శైలజలు పేర్కొన్నారు. మంగళ వారం వారు మాట్లాడుతూ 29వ తేదీన నియోజకవరంలోని గ్రామ గ్రామాన, పట్టణంలోని వార్డు లలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని చెప్పారు. మొట్ట మొదట విద్యా వంతులకు, మేధావులకు, యువతకు, మహిళలకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ, గిరిజన వర్గాలకు అన్ని రంగాలలో అవకాశం కల్పించి సామాజిక భద్రతను అందించిన ఘనత తెలుగుదేశం పార్టీది అని చెప్పారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం తో పాటు విద్య, ఉపాధి, రాజకీయ సామాజిక రంగాల్లో అవకాశం కల్పించారని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా తిరుపతిలో పద్మావతి విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా టిడిపి దే అని చెప్పారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని కాపాడి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన మహనీయుడికి భారత ప్రభుత్వం తక్షణమే భారతరత్న ఇచ్చి గౌరవించాలని వారు డిమాండ్ చేశారు.అన్నివర్గాలకు అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీ 41 వసంతాలు పూర్తి చేసుకోవడం ఆనందదాయకం ఇదే స్ఫూర్తితో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కందుకూరు తెలుగు మహిళా సైన్యం పనిచేస్తుందని తెలిపారు .

గ్రీన్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచ్ ఏర్పాటు

విశాలాంధ్ర - కావలి: గ్రీన్ హాండ్స్ ఆర్గనైజషన్ సంస్థ సభ్యురాలి(గుప్తదాత)సహ కారంతో కావలి ఆర్టీ సీ ప్రాంగణంలో సిమెంట్ బెం చ్ మంగళవారం వేయిం చా రు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు వేమూరి గాయత్రి మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం పలు బస్టాండ్ లలో సభ్యుల సహకారంతో సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రీన్ హాండ్స్ సంస్థ వారు తమ డిపోతో సహా పలు డిపోలలో, నెల్లూరు లోని ఆర్టీసీ ట్రైనింగ్ కాలేజీ లో వందలాది మొక్కలు నాటారని, సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేసారని అన్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు వేమూరి గాయత్రీ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ తరఫున వేమూరి గాయత్రి, వేమూరి శ్రీలేఖ, పబ్బిశెట్టి శార్వాణి, మట్టా రజిని, ఇన్నమూరి శ్రీలత, ఆర్టీసీ అధికారులు రవి ప్రకాష్, జనార్ధన్ పాల్గొన్నారు.

రైల్వే గేటును పరిశీలించిన రైల్వే సహాయ డిఇ

విశాలాంధ్ర- బిట్రగుంట: బిట్రగుంట రైల్వే పరిధిలోని గంగతిప్పవద గల 141 లెవెల్ క్రాసింగ్ రైల్వే గేటును నెల్లూరు రైల్వే ఏడిఎన్ అపూర్వ వశిష్ట తహశీల్దార్ లక్ష్మీనారాయణతో కలిసి మంగళవారం పరిశీలించారు. రాబోవు కాలంలోఅన్ని రైల్వే లెవెల్ క్రాసింగ్ లవద్ద అండర్పాస్ లు నిర్మించే అవకాశం ఉన్నందున వాహనాల రాక పోకలకు గల అవకాశాలు అవసరమైన రహదారుల అనుసంధానం పైరైల్వే అధికారులు స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి ఉమ్మడి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలోవారి వెంట గ్రామ రెవెన్యూ అధికారులు కిరణ్, సర్వేయర్ సురేష్ రైల్వే అధికారులు ఉన్నారు.

చిన్నారుల భవిష్యత్తుకు ఎన్ఎస్ఆర్ ట్రస్ట్ అండ

విశాలాంధ్ర- విడవలూరు: విడవలూరు మండలం, రామ తీర్థం పంచాయతీ లోని పాతూ రులో చిన్నారి నటారు కారుణ్య కొంతకాలంగా గుండె సంబం ధిత వ్యాధితో బాధపడుతూ ఉండడంతో చికిత్స నిమిత్తం రూ.50 వేలు అదే గ్రామంలో తండ్రిని కోల్పోయిన పురిణి లోహిత కు రూ.20 వేలు, పురిణి లోకేష్ కు రూ.20 వేలు, తండ్రి వికలాంగుడై ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పురిణి అశోక్ కు రూ.20 వేలు, పురిణి పల్లవి రూ.20 వేలు నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వరిణి సొసైటీ బ్యాంకులో పిల్లలకు 18 సంవత్సరాలు వచ్చేంత వరకు ఫిక్స్ డిపాజిట్ చేయించి ఆ పత్రాలను వారి కుటుంబ సభ్యులకు కోవూరు శాసనసభ్యులు ప్రసన్నకుమార్ రెడ్డి అందించారు.

వైయస్సార్ ఆసరా మూడవ విడత సంబరాలు

- మహిళలకు ఆసరా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- మహిళతోనే సమాజ ఆర్థిక అభివృద్ధి
- చేయూతతో ప్రతి మహిళ అభివృద్ధి సాధించాన్నదే సీఎం ఆశయం

విశాలాంధ్ర- లింగసముద్రం: వైయస్ఆర్ ఆసరా మూడవ విడత సంబరాలు కార్యక్రమాన్ని లింగసముద్రం మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి హాజరై లింగ సముద్రం మండలానికి చెందిన 784 స్వయం సహాయక సంఘాల గ్రూపులకు 8 కోట్ల 47 లక్షల రూపాయల నగదు చెక్కులను మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళ ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తే సమాజం ముందుకు సాగుతుందనేది ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు . అందుకని నాలుగు సంవత్సరాల కాలంలో మహిళల అభివృద్ధి కోసం ఆయన అందించిన చేయూత సహాయ సహకారాలు ఎనలేనివన్నారు. ముఖ్యమంత్రి ఆశయాల కనుగుణంగా మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల డ్వాక్రా ఏపీఎం కే సింహాద్రి రావు, డ్వాక్రా సంఘ మండల అధ్యక్షురాలు బేరి రమణమ్మ , ఎంఆర్ఓ సుధాకర్ రావు, ఎంపీడీఓ శేషుబాబు, ఎంపీపి పెన్నా కృష్ణయ్య, జేడ్పీటీసి నళిని పద్మ , జేసీఎస్ మండల కన్వీనర్ వరికూటి కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతి రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మేకనబోయిన శ్రీనివాస్ యాదవ్ వంటేరు శ్రీనివాసులు, బ్యాంకు అధికారులు వైసీపీ నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసిలు, అభిమానులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అక్వా రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రైతు సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, 10ఎకరాల లోపు వున్న అక్వా రైతు లందరికి రూ.1.50 పైసలకే సబ్సిడీ కింద విద్యుత్ ను అందించే ప్రక్రియకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సర్వేపల్లి నియోజ క వర్గం, తోటపల్లిగూడూరు మండలం, కోడూరు-2 గ్రామ సచివాలయ పరిధిలోని పాత కోడూరు గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మిం చిన గ్రామ సచివాలయ నూతన భవనాన్ని, 5 లక్షలతో నిర్మించిన తాగు నీటి శుద్ధి కేంద్రాన్ని మంత్రి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించివివరిస్తూవారి సమస్యలు తెలుసుకుంటూ,వివిధ పథకాల కింద వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలుసుకోవడంతో పాటు ఏదైనా సాంకేతిక కారణాల వలన సంక్షేమ పథకాలు అందక పోతే, సంబంధిత లబ్ధిదారునికి అందించడం జరుగుతోందన్నారు. గ్రామాల్లో దశాబ్దాల కాలం నుండి దీర్ఘకాలంగా పెండింగ్లో ఉండి మిగిలి పోయిన సమస్యలను తెలు సు కొని పరిష్కరించడం జరు గు తోందన్నారు. ఈ పంచాయతీ పరిధిలో 37.15 కోట్ల రూపాయలతో సిమెంటు రోడ్లను, 13.50 కోట్ల రూపాయలతో సైడు కాలువల నిర్మాణాలు చేపట్టడంతో పాటు, 14 ఆర్.ఓ ప్లాంట్స్ మంజూరు చేశారని మంత్రి వివరించారు. జల్ జీవన్ మిషన్ పథకం కింద 8.82 కోట్ల రూపాయలతో చెరువుల పునర్నిర్మాణ పనులు చేపట్టడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. ధాన్యానికి గిట్టుబాటు ధర లభించి నేడు రైతాంగం చాలా సంతోషంగా ఉన్నారన్నారు. రెండో పంటకు కూడా సాగు నీరు అందిస్తామని మంత్రి తెలిపారు. 10 ఎకరాల లోపు వున్న అక్వా రైతు లందరికి రూ.1.50 పైసలకే సబ్సిడీ కింద విద్యుత్ ను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టబోతున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాల్లో ప్రజల కు అవసరమైన మౌలిక సదు పాయాలు సంపూర్ణంగా, సమగ్రంగా పూర్తి చేయడంతో పాటు, గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు, ప్రజాప్రతి నిధులు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఉరివేసుకొని టిప్పర్ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపా దు మండలం పొలిరెడ్డి పల్లి సచివాలయం పక్కన కంప సముద్రం రిజర్వాయరుకు మట్టి తోలే టిప్పర్ డ్రైవర్ చెట్టుకు ఉరిసుకుని మృతి చెందాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందిం చారు. మృతుడు కడప జిల్లా నందిపల్లి గ్రామనికి చెందిన కేశవ (35) గా పోలీసులు గుర్తిం చారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చెన్ను బాలకృష్ణారెడ్డికి నేదురుమల్లి, మేరీగ నివాళులు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల ప్రజలకు అండదండగా నేనున్నానంటూ, కులు, మత భేదాలు లేకుండా ఏ పార్టీ వ్యక్తినైన తన ఆత్మీయులుగా భావించి ఆదుకునే నిస్వార్థ పరుడు వైసీపి సీనియర్ నాయకులు, రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చెన్ను బాలకృష్ణారెడ్డి ఇక లేరని తెలుసు కొని అయన స్వగ్రామమైన రాపూరు మండలం సంక్రాంతిపల్లి లోని వారి నివాసంకు వెళ్లి పార్థీవ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, దు:ఖసాగ రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను, ఆత్మీయులను ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, రాపూరు స్థాని కులు స్థానిక సం స్థల ఎంఎల్ సి మేరీగ మొరళీ ధర్, సుదీర్ఘ రాజకీయ కుటుంబీకులు బాబాయి, అబ్బాయి లైన పాపకన్ను మధుసూధన్ రెడ్డి, పాప కన్ను దయాకర్ రెడ్డి, రాపూరు స్థానికులు వైసిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శులు బత్తిన పట్టాభి రామిరెడ్డి నివాళులర్పించారు. రాపూరు మండల గోనుపల్లి గ్రామ స్థానికులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలక వర్గ మాజీ చైర్మన్, రాపూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, రాపూరు మండల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ వైసిపి నాయకులు శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ మాదమాల పిచ్చిరెడ్డి, మైనారటీ నాయకులు డాక్టర్ ఖాదర్ భాషా, బోజ్జన పల్లి పుట్టాంరెడ్డి కృష్ణారెడ్డి నివాళులర్పించారు.

చెన్ను బాలకృష్ణా రెడ్డికి కన్నీటి వీడ్కోలు

- అంతిమ యాత్ర లో ప్రముఖులు
- పాడె మోసిన ఆనం రామనారాయణరెడ్డి, తదితరులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చెన్నుబాలకృష్ణారెడ్డి అంతిమ యాత్ర మంగళవారం రాపూరు మండలం సంక్రాంతి పల్లిలోని వారి నివాసం వద్ద ఉదయం 9.30 గంటలకు వారి తోటలోనే అంతిమ క్రియలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న అభిమానులు, నాయకులు, పలువురు ప్రముఖుల నివాళి మధ్య సాగింది. మాజీ మంత్రి, వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి, మాజీ జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్, ఉదయగిరి నియోజకవర్గ వైసిపి కన్వీనర్ మెట్టుకూర ధనంజయ రెడ్డి తదితర ప్రముఖులు పాడె మోసిన వారిలో వున్నారు.

ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి: టిడిపి

నెల్లూరు సిటి ఇంచార్జ్ కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీనివాస అగ్రహారంలో తీసిన ఇళ్లకు సాలు చింతల వద్ద స్థలాలు ఇస్తామని అనిల్ ఇచ్చిన మాట ఏమైం ది? అక్రమంగా ఇల్లు తొలగిస్తే ఊరుకోను. ఎంత దూర మైనా వెళ్తాను.. అక్కడి నుంచే కమిషనర్ హరితకు, ఎస్పీ విజయారావుకి ఫోను చేసి కోటంరెడ్డి మాట్లాడారు. కోటంరెడ్డి జోక్యంతో ఇళ్ల తొలగింపు ఆగింది. అధికారులకు కోటంరెడ్డి కృతజ్ఞ తలు తెలిపారు. శ్రీనివాస అగ్రహారంలో 35 ఏళ్లుగా ప్రజలు నివాసం వుంటున్నారు. ఇక్కడ ఇళ్లు తొలగిస్తే సాలు చింతలలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వెంకటేశ్వర పురంలో ఇచ్చి వారిని ఇబ్బంది పెడితే ఉద్యమాలు చేస్తానని నెల్లూరు సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. ఇల్లు తొలగిస్తున్నారనీ కోటంరెడ్డికి స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. ఇల్లు తొలగించేందుకు వచ్చిన అధికారులతో మాట్లాడారు. సిటీ ఎమ్మెల్యే అనిల్ ఉద్దేశ పూర్వకంగానే ఇల్లు తొలగిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చెప్పినట్లే సాలు చింతలోనే వీరికి స్థలాలు ఇవ్వాలని కోటంరెడ్డి డిమాండ్ చేశారు. అనిల్ అవసరానికో అబద్దం అడుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. దీంతో కమిషనర్ హరితతో పాటు ఎస్పీ విజయారావుతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. జరుగుతున్న పరిస్థితిని, ప్రజల కష్టాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కమిషనర్ అధికారులను వెనక్కి రప్పిస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. సాలుచింతలోనే వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నేత అనురాధ, ఆకుల హనుమంతరావు, కువ్వారపు బాలాజీపుట్టా అజయ్, తంబి సుజన్, సురేంద్ర, కృష్ణారావు, ఎద్దు మహేష్ మధు, సుశీల, శ్రీదేవి, లత పాల్గొన్నారు.

నా చివరి శ్వాస వరకు జగన్‌తోనే ఉంటా: ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి

విశాలాంధ్ర-విడవలూరు: మండలంలోని రామ తీర్థం గ్రామంలోని ఆంజనేయ పురంలో కొవ్వూ రు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడుతూ నేను పార్టీ మారుతు న్నట్టు సోషల్ మీడియా లో కొంతమంది దుష్ప్రచారం చేశారని, అయి తే వాస్త వాలు ఏమిటో తెలుసుకో కుం డా తప్పుడు వార్తలు రాయడం సరికాదు అని, నా తుది శ్వాస వరకు జగన్మోహన్ రెడ్డి తోనే, ఒకవేళ తాను చనిపోయినా, కుమా రుడైన రజిత కుమార్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి తోనే వుంటారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మా కుటుంబాన్ని గుర్తించి నెల్లూరు బ్యారేజ్‌కి తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేరుమీద నామకరణం చేశారన్నారు. ఇంతకన్నా నాకు ఇంకేం కావాలని ఆయన అన్నారు. అంతే కాకుండా ప్రతిపక్షాలైన టిడిపి, బిజెపి, జనసేన ఇలాంటి చెత్త పార్టీలలో చేరాల్సిన అవసరం నాకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ ఆంజనేయులు, ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ సింగ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు, మాజీ ఏఎంసి చైర్మన్లు, దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, రామిరెడ్డి విజయభాన్ రెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైసీపీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి, గౌరవాధ్యక్షులు నవీన్ రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు ఆవుల వాసు, నెల్లూరు చెంచురత్నం, నాసినా రమణయ్య, మాజీ సర్పంచ్ కాగోళ్ళ మస్తానయ్య, అధిక సంఖ్యలో అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

పాము కాటుకు గురై మహిళ మృతి

విశాలాంధ్ర-నెల్లూరు: అల్లూరు మండల పరిధిలోని తూర్పు గోగుల పల్లి పంచాయితీ పరిధిలోని చంద్రశేఖరపురం గ్రామం లో పురిని శేషమ్మ తన ఇంటి వద్ద పెరిగిన గడ్డి, రాళ్ళు తొలగిస్తూ పరిసరాలు శుభ్రం చేస్తుండగా కుడి చేయి మధ్య వేలికి పాము కాటు వేయడంతో ఆమె భయపడి అరుస్తూ ఉండగా పక్కింటి వారి సహా యంతో అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మృతురాలి భర్త సుమారు 20 సంవత్సరాల కిందట చనిపోయారని పిల్లలు కూడా లేకపోవడంతో ఆమె చెల్లెలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

బావిలో దూకి యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంట లో మంగళవారం రావి వెంకటేశ్వర్లు(50) వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న బిట్రగుంట ఎస్సై ఆదిలక్ష్మి హుటాహుటిన తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. వెంకటేశ్వర పాలెం రైల్వే స్టేషనుకు పడమర వైపు ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న వెంకటేశ్వర్లు మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములు చేయడమే సీఎం లక్ష్యం

-మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్రంలోని ప్రతి మహిళను సొంత అక్క చెల్లెళ్ళుగా భావించి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములను చేస్తున్న ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పొదలకూరు మండల కేంద్రంలో వైఎస్ఆర్ ఆసరా 3 వ విడత నిధులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి కాకాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత డిఆర్‌డిఎ పీడీ సాంబశివ రెడ్డి కార్యక్రమ ముఖ్యోద్దేశం గురించి వివరిస్తూ స్వయం సహాయక సభ్యులు బ్యాంకు రుణాలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో మహిళలకు అండగా నిలుస్తూ ప్రభుత్వమే చెల్లించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన జీవనోపాధి కల్పన దిశగా మహిళలు ముందంజలో ఉండా లన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలను సొంత అక్కాచెల్లెళ్ళుగా భావిస్తూ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సాయం, సహాయక సభ్యులకు ఆసరా 3వ విడత నిధులను విడుదల చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లాలోని 34,440 గ్రూపులకు రూ.826 కోట్లు మంజూరు చేశా మన్నారు. అందులో సర్వేపల్లి నియోజకవర్గంకు సంబంధించి 4056 గ్రూపులకు రూ.91కోట్ల83లక్షలు నిధులు మంజూరు కాగా పొదలకూరు మండలంకు సంబంధించి 1039 గ్రూపులకు రూ.25 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఒక పథకానికి నిధులు కేటాయించడం గతంలో ఎన్నడూ లేదన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఎదురైనప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే రెండు విడతలు మంజూరు చేసి ఇప్పుడు మూడో విడత నిధులు మంజూరు చేశారన్నారు. మహిళలు కుటుంబాన్ని చక్కదిద్దటంలో ముఖ్యపాత్ర పోషిస్తారని, అలాంటి మహిళలకు ఆసరాగా ఉంటూ సహాయం అందచేస్తే అద్భుతాలు చేస్తారనే ఉద్దేశంతోనే ప్రతి పథకాన్ని మహిళల పేరుతోనే ముఖ్యమంత్రి అమలు చేస్తారన్నారన్నారు. మహిళల గురించి ఇంతలా ఆలోచించే ముఖ్యమంత్రి దేశంలోనే లేరని, వారిని ఆర్థిక స్వాలంబన దిశగా నడిపించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం

చేసుకుని విభిన్న తరహా జీవనోపాధులు ఎంచుకుని ఆర్థిక సుస్థిరత సాధించాలన్నారు. సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలను విరివిగా ప్రోత్సహిస్తున్నామని, వీటి ద్వారా వారు జీవితంలో నిలదొక్కుకోవడమే కాకుండా మరింత మందికి ఉపాధి కల్పిస్తారన్నారు. అంతకుముందు మంత్రి కాకాణి స్వయం సహాయక గ్రూపులు ఉపాధి పొందుతున్న వివిధ రకాల స్టాళ్లను పరిశీలించారు. పొదలకూరు మండలం నకు సంబంధించిన వైఎస్ఆర్ ఆసరా 3 వ విడత మొత్తం 8 కోట్ల 41 లక్షల 26 వేల మూడు వందల తొంభై తొమ్మిది రూపాయల చెక్కును మహిళలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెమ్మ,గ్రామ ప్రముఖులు గోపాల్ రెడ్డి, రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్ రాజు, వందలాది మహిళలు పాల్గొన్నారు.

మళ్లీ నేనే ఎమ్మెల్యే: ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర -ఉదయగిరి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ నుంచి మళ్లీ పోటీ చేసి ఎమ్మెల్యే అవుతానని శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని పలువురు నాయకులతో పిచ్చాపాటిగా మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వైసీపీ కోసం శాసన సభ్యునిగా తనకు నాలుగున్నర సంవత్సరం పదవి కాలం ఉండగానే రాజీనామా చేసినట్టు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి తాను డబ్బు కోసం శాసనమండలి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేశానని ఆరోపణలు చేసి పార్టీ నుంచి సస్పెండ్ చేయడం దారుణ మని అన్నారు. ఆ పార్టీ పెద్దలకు సమంజసం కాదు అన్నారు. గత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తనకు పదవి తోపాటు ఆర్థికంగా సాయం చేస్తానన్నా లొంగలేదన్నారు. తాను ప్రజా మనిషిని ప్రజలతో కలిసే నడుస్తాను వారికోసం ఎన్ని పోరాటాలు చేయడానికి అయినా అవమానాలు భరించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. నియోజవర్గం నుంచి నాలుగు సార్లు తనను ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి బ్రహ్మరథం పట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా ప్రజలు తనతోనే ఉంటారని అన్నారు. రానున్న రోజుల్లో మనందరి భవిష్యత్తు చాలా బ్రహ్మాండంగా ఉండబోతుందని నాయకులకు భరోసా కల్పించారు. కొందరు తన కాళ్లు పట్టుకొని పదవులు సంపాదించుకొని తనపైనే తిరగబడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో వారికి కాలమే గుణపాఠం చెప్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా, హుస్సేన్, వెంగల్ రెడ్డి, సుభాని, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

భవితాకేంద్రాన్ని సందర్శించిన జిల్లా సహిత విద్యా కో ఆర్డినేటర్ ధనమ్మ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులోని మండల విద్యా వనరుల కేంద్రంలోని భవితా కేంద్రం లో ప్రత్యేక అవస రాలు గలిగిన దివ్యంగుల కేంద్రంను బుధవారం జిల్లా సహిత విద్యా కో ఆర్డినేటర్ ధనమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో జరిగే సేవలు గురించి అడిగి తెలుసు కున్నారు. అధికారి ధనమ్మ మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలకు ప్రభుత్వం అందించే పథకాల గురించి తెలియజేశారు. భవిత కేంద్రం నందు అందించే సేవలు గురించి దివ్యాంగుల పిల్లలకు వాళ్ళ తల్లిదండ్రులకు తెలిపారు. రాపూరు భవిత కేంద్రంలో 2022-23 సంబంధించి దివ్యాంగులు విద్యార్థులకు ప్రభుత్వం అందించిన అలవెన్సెస్ ఎస్కార్ట్ 11 మందికి ట్రాన్స్పోర్ట్ అలవె న్స్ 9 మందికి బాలికల స్టైఫండ్ 30 మందికి ఇంటి వద్దనే విద్య ఆరుగురు విద్యార్థులకు ఇచ్చారు. ఇంకా ప్రభుత్వం ఇచ్చే పథకాలు ఉపయోగించుకొని ప్రతిరోజు భవిత కేంద్రంకు వచ్చి అన్ని సేవలను ఉపయో గించుకోవాలన్నారు. కోఆర్డినేటర్ ఇంటి వద్దనే విద్య కార్యక్రమంలో భాగంగా పి ఈశ్వర్ అనే విద్యార్థి ఇంటికి వెళ్లారు. విద్యార్థి తల్లిదండ్రులను ప్రభుత్వం అందించే భవితా కేంద్రం అందించే సేవలు గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి శ్రీనివాసులు, ఐఆర్పీలు ఎంఆర్సి సిబ్బంది రమీజ్, కుద్దుస్ ,మస్తానమ్మ పాల్గొన్నారు.

పోషణ పక్వాడ పై అవగాహన

విశాలాంధ్ర -మనుబోలు: కిశోరి బాలికలు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్త లు, గురుంచి పోషణ పక్వాడ పై మనుబోలు మండలం బద్దెవోలు(2) అంగన్ వాడి కేంద్రం వద్ద సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిలుగా సర్పంచ్ శశి కుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు. మనుబోలు సెక్టర్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిశు సంక్షేమ శాఖ జిల్లా పిడి దేశాలు మేరకు వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి సూచనలతో పోషణ పక్వాడి పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం కిశోరి బాలికలు తీసుకొని వారు సూక్ష్మ దాతువు లోపాలు లేకుండా కాపాడు కోవాలన్నారు. ప్రభుత్వం వీరి కోసం అవగాహన కార్యక్రమం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు దొరసానమ్మ, సంపూర్ణమ్మ, హర్షవీణ, ఆయా సుందరమ్మ స్థానిక తల్లులు, పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి: ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర- బిట్రగుంట: ఎమ్మార్పీఎస్ నాయకు డు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రెండవ విడత మాదిగల సంగ్రామ యాత్రలో భాగంగా సూళ్లూరుపేట నుండి కావలి వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర మంగళవారం బోగోలుకు చేరింది. ఈ సందర్భంగా మాదిగల వర్గీ కరణ చట్టబద్ధతపై నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు గోచిపాతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలకు అన్యాయం చేశాయని ఈ విషయంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 31న నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పెద్దఎత్తున మాదిగలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ గోవిందు సురేష్ మాదిగ మహిళా కన్వీనర్ గేరాజానకి సీనియర్ నాయకుడు ఏసిపోగు జయరాజ్, బంకఫిలిప్ పాల్గొన్నారు.

1న మండల సర్వసభ్య సమావేశం: ఎంపిడిఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ఏప్రిల్ 1వ తేదీ శనివారం మధ్యాహ్నం 3గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ రఫిక్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంకు జడ్పిటీసీ, ఎంపీటీసీలు, కో ఆప్షన్ నెంబర్, సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు అందరూ పూర్తి సమాచారంతో సమావేశంకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

రక్త హీనత నివారించడానికే పోషన్ ఫక్వాడా

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: గర్భవతులు, బాలింత లు, పిల్లలు తప్పని సరిగా క్రమం తప్పకుండా పోషకా హారం తీసుకోవా లని మిల్లెట్స్‌ని ఎక్కువగా ఉపయోగిం చడం వలన రక్తహీనతను నివారించవచ్చునని అంగన్‌వా డీ సూపర్వైజర్ కొత్తూరి సునీత తెలియజేశారు. మంగళవారం మండలంలోని నూకవరం గ్రామంలో సెక్టార్ 2 లెవల్ లో పోషన్ పక్వాడా కార్యక్రమం అంగన్వాడీ సూపర్వైజర్ కొత్తూరి సునీత ఆధ్వర్యం లో అంగన్వాడీ కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగా హన పెంచడం, ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్చి 20వ తేదీ నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు 15రోజుల పాటు పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2023 సంవత్సరాన్ని అంతర్జా తీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించారని తెలిపారు. రక్తహీ నత, ఐరన్, విటమిన్ సి లోపం ఏర్పడ కుండా ఉండేందుకు అవి అధికంగా ఉండే ఆహారం, మిల్లెట్స్ పై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా బాలింతలు, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభు త్వం అందిస్తున్న పోషకాలను గురించి వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

పిల్లలకు ప్రేమ మమత వాత్సల్యం పెంపునకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలి

- నాగసాయి సూరి పరవస్తు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎల్లంరాజు సాత్విక శ్రీ 9వ జన్మదినోత్సవం సందర్భంగా మంగళ వారం గౌతమ్ నగర్ లోని హరిత వృద్ధుల ఆశ్రమం నందు జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సాత్వికశ్రీ తల్లిదండ్రులు ఎల్లంరాజు సురేష్, మౌనిక, మేనమామ అత్త నరేష్, సుకన్య ఆధ్వర్యంలో ఆశ్రమంలోని వృద్ధులకు మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇచ్చారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి కేంద్ర ఫిల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ నాగసాయి సూరి పరవస్తు మాట్లాడుతూ చిన్నతనం నుంచి పిల్లలకు ప్రేమ, మమత, వాత్సల్యం పెంపొందిం చేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాశ్చాత్త నాగరికత పెరిగిన తరుణంలో వసుదైక కుటుంబం నుంచి ఒంటరి కుటుంబానికి మన సమాజం మారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పదిమంది పిల్లల్ని పెంచేందుకు తల్లిదండ్రులు తమ సర్వసుఖాలను త్యాగం చేస్తారని, పిల్లలు మాత్రం ఇద్దరు తల్లిదండ్రులని పోషించేందుకు వంతులు వేసు కోవడం ఆవేదన కలిగి స్తోందన్నారు. చిన్నతనం నుంచి చిన్నారులలో పెద్దలను గౌరవించడం, పెద్దల్ని చూసే బాధ్యతను తెలియ జేయడం విధిగా స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, పీఎంపీ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, వసుజోతి ట్రస్ట్ చైర్మన్ జే.వసుంధర, చైల్డ్ షేప్పర్డ్ ట్రస్ట్ చైర్మన్ నూర్జహాన్ బేగం, ఆశ్రమ నిర్వాహకురాలు రాజేశ్వరి, నారాయణ పాల్గొన్నారు.

గుండె పోటుతో వీఆర్ఓ మృతి

విశాలాంధ్ర -ముత్తుకూరు: ముత్తుకూరు మండలం పైనాపురం రెవెన్యూ పంచాయతీ రెవెన్యూ కార్యదర్శి రమేష్ బాబు 56 మంగళవారం ఉదయం గుండె పోటుతో మరణించారు. బంధువుల కథనం ఉదయాన్నే లేచి డ్యూటీకి వెళ్ళు ఎందుకు ఇంట్లో సిద్ధమవుతుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో తనకు గుండెల్లో నొప్పి ఉన్నందుంటూ కింద పడిపోయాడని వారు తెలిపారు. వెంటనే నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని వారు తెలిపారు. సంఘటన తెలుసుకున్న ముత్తుకూరు తహశీల్దార్ మనోహర్ బాబు, సర్వేయర్, కార్యాలయ సిబ్బంది, మండలంలోని వీఆర్వోలు అందరూ నెల్లూరు ముత్యాల తోపు లోని రమేష్ బాబు నివాసానికి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు. మనల్ని రాజకీయ పార్టీ నాయకులు కూడా ఆయన నివాసానికి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు.

గోల్డ్ మెడల్ సాధించిన నిఖత్ జరీన్ కు అభినందన

విశాలాంధ్ర-రాపూరు:వరల్డ్ లెవల్లో ఉమెన్స్ వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో ఇండియన్ ముస్లిం మైనారిటీ తెలుగు రాష్ట్రానికి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన నిఖత్ జరీన్ 2023 లో గోల్డ్ మెడల్ సాధించిన ఇండియన్ బాక్సింగ్ స్టార్ నిఖత్ జరీన్‌కు అర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి అందరికీ పంచు తూ సంబరాలు జరుపుకున్నామని అర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ పఠాన్ నూరే నభి తెలిపారు. ఈ సందర్భంగా పఠాన్ మాట్లా డుతూ ప్రపంచ ఉమెన్స్ బాక్సింగ్ చాంపి యన్ షిప్ 2023 తెలుగు రాష్ట్ర లకు చెందిన ఇండియన్ బాక్సింగ్ ఛాంపియన్ స్టార్ నిఖత్ జరీన్ ప్రపంచ దేశాల్లో భారత్ దేశ బాక్సింగ్ విభాగంలో రెండు సార్లు గోల్డ్ మెడల్ సాధించి, ప్రపంచంలో, తెలుగు రాష్ట్రాలకు భారతదేశానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన ఇండి యన్ బాక్సింగ్ స్టార్ నిఖత్ జరీన్ కు శుభాకాంక్ష లుతెలుపుతూ సంబరాలు జరిపామని నూరేనబి తెలిపారు.

నేడు టిడిపి అవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- రాపూరు: టిడిపి 41 వ ఆవిర్భావ దినో త్సవ సందర్భంగా రాపూరుమం డలే ంద్రంలో పార్టీ జెండా అవిష్కరణ జరుగుతుందని టిడిపి రాపూరు మండల అధ్యక్షులు దందొలు వేంకటేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతు బుధవారం ఉదయం 10 గంటలకు టిడిపి 41వ ఆవిర్భావదినో త్సవం సందర్భంగా రాపూరు మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ, 1983 నుంచి ఉన్న సీనియర్ టిడిపి కార్యకర్తలను సన్మానిస్తామని, ఈ కార్యాక్రమానికి రాపూరు మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యు లు, జిల్లా కమిటీ సభ్యు లు, అనుబంధ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ కమిటీ, అనుబంధ కమిటీ స భ్యులు పాల్గొన్ని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.

కార్పొరేషన్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మేనేజర్ ఇనాయతుల్లాకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ కార్మికులు, ఉద్యోగులు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సమస్యల పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చట్ట ప్రకారం అమలు కావలసిన క్యాజువల్ లీవులు, పండుగ సెలవులు, మెటర్నటీ లీవులు అమలు కావడం లేదన్నారు. జీతాలలో నుండి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ పేరుతో కోట్ల రూపాయల డబ్బులు పట్టుకుంటున్నారని, బెనిఫిట్స్ మాత్రం ఒక్క రూపాయి కూడా కార్మికులకు దక్కడం లేదన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో విధుల్లో చనిపోయిన కార్మికుడికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చారని, వైసిపి ప్రభుత్వం వచ్చాక గడిచిన మూడు సంవత్సరాల కాలంలో 9 మంది విధులు నిర్వహిస్తూ చనిపోతే ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం సిగ్గుచేటున్నారు. చనిపోయిన కార్మికుల స్థానాలలో వారి వారసులకు ఇవ్వాల్సిన ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన దుస్తులు, చెప్పులు, సబ్బులు, నూనెలు, గ్లౌజులు ఒక్కసారి కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు. పనిముట్లు కార్మికుల కొనుక్కోవాల్సిన దుస్థితి ఉందన్నారు. మున్సిపల్ కార్మికు లందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని విభాగాల కార్మికులకి హెల్త్ అలవెన్స్ వర్తింప చేయాలన్నారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికుల శ్రమ వల్లే కోట్ల రూపాయల పన్నులు కార్పొరేషన్ ఖజానాకు చేరుతున్నాయని అన్నారు. కానీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా చిన్నచూపు చూడడం సరైన చర్య కాదని అన్నారు. అనేకసార్లు కమిషనర్, మేయర్, కలెక్టర్, ఎమ్మెల్యేలు, పాలకవర్గ సభ్యులకు సమస్యలు విన్నవించినా ఫలితం శూన్యం అని అన్నారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం అశోక్, వజ్రమ్మ, సునీల్, మారుతి, దేశ మూర్తి, కామాక్షమ్మ, లోకేష్,చెన్నయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జాన్సీ లక్ష్మీ బాయి ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జనసేన పార్టీ వీర మహిళ జాన్సీ లక్ష్మీ బాయి వీరత్వం పునికి పుచ్చు కున్న కాళహస్తి ఇంఛార్జి కోటా వినుతా చిందేపల్లి గ్రామస్థుల కోసం చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు జనసేన నెల్లూరు జిల్లా తరపున కలసి సంఘీభావం తెలిపారు. స్వాతంత్రం పూర్వం వున్న అర్అండ్ బీ రోడ్డును ఎటువంటి నోటీసులు లేకుండా గ్రామస్థుల మద్దతు లేకుండా ఉన్న ఫలానా అడ్డంగా గోడ కట్టడం అమా నుషం. వైసిపి నాయకుల అండదండలతో ప్రజాస్వామ్యంను అవమాన పరుస్తూ కట్టిన ఈ గోడకు కు అధికారుల కాపు కాయటం దారుణం అన్నారు. కంపెనీ కోసం ఏర్పరిచిన ఈ రోడ్డు నుంచి వారి గ్రామం వెళ్లాలంటే నిర్మానుష్య ప్రదేశంలో ఐదు కిమీలు నడిచి వెళ్లాలి. ఆడపిల్లలు గ్రామస్థులు ఈ దారి నుంచి వెళ్లాలంటే భయాం దోళనలకు గురి అవుతున్నారు. ప్రాణం పోయినా ఈ గోడను అంగీకరించేది లేదంటూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తమ నాయకులు తోడుగా పెద్ద వయసు గల గ్రామస్థులు దీక్ష లో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక బయోగ్యాస్ ప్లాంట్లు వాస్తవమేనా?

రాజ్యసభలో ప్రశ్నించిన సభ్యులు వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మధ్యప్రదేశ్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక బయోగ్యాస్ ప్లాంట్లు ఉన్నాయన్న విషయం వాస్తవమేనా? అలా అయితే, మరిన్ని బయో గ్యాస్ ప్లాంట్లుఏర్పాటు చేసేందుకు మంత్రిత్వ శాఖ చేపట్టవలసిన పథకాల వివరాలు, ముఖ్యంగా గ్రామీణ ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి 2023-24లో అలాంటి పథకాల కోసం కేటాయించిన బడ్జెట్ వివరాలు, వీటి కోసం ఇచ్చిన ఆర్థిక సహాయం తగినది కాదని, దీన్ని పెంచాలని డిమాండ్లు వస్తున్న విషయం వాస్తవమేనా? అలా అయితే, ఈ అభ్యర్థనపై మంత్రిత్వ శాఖ తీసుకున్న చర్యలు, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి గ్రామంలో ఒక బయోగ్యాస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు చేస్తున్న కృషిని, చర్యలను తెలపాలని ప్రశ్నించారు. స్పందించిన కేంద్రమంత్రి ఆర్.కె.సింగ్ మధ్యప్రదేశ్ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ లో అత్యధిక బయోగ్యాస్ ప్లాంట్లు ఉన్నాయన్న విషయం వాస్తవం కాదు. మహారాష్ట్రలో అత్యధిక సంఖ్యలో బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయబడ్డాయని, తర్వాత కర్ణాటక , ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 2021-22 నుండి 2025-26 వరకు మినిస్ట్రీ ఆఫ్న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ నేషనల్ బయోఎనర్జీ కార్యక్రమాన్ని నోటిఫై చేశారన్నారు. ఈ నేషనల్ బయోఎనర్జీ ప్రోగ్రామ్‌లో కింది భాగాల కింద దేశంలో బయోగ్యాస్ ఉత్పత్తి కోసం వివిధ సామర్థ్యం గల ప్లాంట్ల కోసం కేంద్ర ఆర్థిక సహాయం కోసం ఒక నిబంధన ఉందన్నారు. వేస్టుఎనర్జీప్రోగ్రామ్, బయోగ్యాస్ ప్రోగ్రామ్2023-24 సంవత్సరానికి మినిస్ట్రీ ఆఫ్న్యూ అండ్ రెన్యూవబుల్ఎనర్జీ బయోగ్యాస్ కార్యక్రమం కింద రూ.95కోట్ల బడ్జెట్‌ను కేటాయించారు. రాష్ట్రాల నుంచి అందిన సిఫారసుల మేరకు, దేశంలో బయోగ్యాస్ ప్లాంట్‌ల ఏర్పాటుకు న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కేంద్ర ఆర్థిక సహాయం పెంచామన్నారు. కేంద్ర ఆర్థిక సహాయం రూ.9800 నుండి రూ. 70,400 ప్రతి ప్లాంట్ కు, ప్లాంట్ సైజ్‌ను బట్టి, క్యూబిక్ మీటర్‌లో చిన్న బయోగ్యాస్ ప్లాంట్ల కోసం (1-25 క్యూబిక్ మీటర్, రోజు వారి ప్లాంట్ సామర్థ్యం) రూ.35,000 నుండి రూ. 45,000, విద్యుత్ ఉత్పత్తికి కిలోవాట్ చొప్పున రూ. 17,500 నుండి రూ. 22,500 థర్మల్ అప్లికేషన్లకు సమానమైన ప్రతి కిలోవాట్ కు (25 - 2500 క్యూబిక్ మీటర్, రోజు ప్లాంట్ సామర్థ్యం). దీనికి అదనంగా , ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలకు 20 శాతం అధిక కేంద్ర ఆర్థిక సహాయం కోసం నిబంధన ఉందన్నారు. ఈశాన్య ప్రాంతం, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్, జమ్మూ అండ్ కాశ్మీర్, లడఖ్, లక్షద్వీప్, అండమాన్ అండ్ నికోబార్ దీవుల గ్రామాల్లో బయోగ్యాస్ ప్లాంట్‌లను మరింత మెరుగుపరచేందుకు, మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ(ఎంఎన్ఆర్ఇ) ఈ కింది చర్యలు చేపట్టిందన్నారు. చిన్న బయోగ్యాస్ ప్లాంట్లను వ్యవస్థాపించడానికి, రాష్ట్రాలు, యుటీలకు ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వార్షిక లక్ష్యం కేటాయింపు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కేటగిరీల బయోగ్యాస్ లబ్ధిదారునికి అధిక కేంద్ర ఆర్థిక సహాయం కోసం ప్రత్యేక నిబంధనలు ఉన్నాయన్నారు. బయోగ్యాస్ ప్లాంట్‌ను స్లర్రీ ఫిల్టర్ యూనిట్‌లతో లింక్ చేయడానికి అదనపు కేంద్ర ఆర్థిక సహాయంను అందించడం. నిర్మాణం, పర్యవేక్షణ, శిక్షణ, బయోగ్యాస్ నైపుణ్యాల అభివృద్ధి, మొదలైన వాట కోసం ఆర్థిక సహాయం కూడా అందిస్తామన్నారు. వినియోగదారులలో బయోగ్యాస్, దాని ఉపయోగాల గురించి అవగాహన కల్పించడం కోసం, బయోగ్యాస్ శిక్షణ కార్యక్రమాలు గ్రామ స్థాయిలో బయోగ్యాస్ అభివృద్ధి శిక్షణా కేంద్రాలచే నిర్వహించబడుతున్నాయి. అప్లికేషన్ సౌలభ్యం కోసం, బయోగ్యాస్ లబ్ధిదారుడు ఆన్‌లైన్ లో దరఖాస్తు సమర్పించడం కోసం బయోగ్యాస్ వెబ్-పోర్టల్ అభివృద్ధి చేశామని తెలిపారు.

పాసింజర్ రైళ్లను ఉలవపాడులో ఆపాలని వినతి

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు రైల్వే స్టేషన్ లో కరోనాకు ముందు నడుస్తున్న ప్యాసింజర్ రైళ్లను కరోనాకాలంలో దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ఆపివేశారు, తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే రీజనల్ మేనేజర్ (డిఆర్ఎం) గారికి ఉలవపాడు పౌరులు ప్రజాసంఘాలు నాయకులు మెమోరాండం సమర్పించారు. ఈరోజు ఉలవపాడు రైల్వేస్టేషన్ నూతనంగా నిర్మించిన మూడవ రైల్వే ట్రాక్ ను కమిషనర్ ఆఫ్ సెంట్రల్ రైల్వే భద్రత అధికారి శైలంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉలవపాడు రైల్వే స్టేషన్ కు వచ్చిన డిఆర్ఎంకి మెమోరాండం సమర్పించిన ఉలవపాడు పౌరులు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఉలవపాడు రైల్వే స్టేషన్ చాలా పురాతనమైనదని, ఈ రైల్వే స్టేషన్ కు నెలకు 80 వేల రూపాయలు నుండి రెండు లక్షల ఎనభై వేల వరకు ఆదాయం వస్తోందని, కరో నా కాలంలో ప్యాసింజర్ రైళ్ల ను ఆపివేసినందువలన పేద, మధ్యతరగతి ప్రయా ణికులు చాలా కష్టాలు, ఇబ్బందులు పడుతు న్నారని సింగరాయకొండ నుంచి రాత్రి 9 గంటలు దాటితే ఉలవపాడు వచ్చేందుకు ఎలాంటి ప్రయాణ సాధనాలు లేవని, గతంలో ప్యాసింజర్ రైలు ఉంటే రాత్రి 11 గంటలకు అయినా ఉలవపాడు వచ్చే అవకాశాలు ఉండే వని, ప్రస్తుతం సింగరాయకొండ నుంచి ఉలవపాడు రావాలంటే ఆటోలకు 200,రూ,300రూఆటోలకు బాడుగ పెట్టి రావలసిన పరిస్థితి ఏర్పడిందని, పేద మధ్యతరగతి ప్రజలు అంత చార్జీలు భరించ లేక ఇబ్బందులు పడుతున్నారని, అందు వలన కరోనా కాలంలో నిలిపివేసిన రైళ్లను పునరుద్ధరించాలని, కృష్ణ ఎక్స్ ప్రెస్, కాకినాడ పోర్ట్ తిరుపతి పినాకిని ఉలవపాడు రైల్వే స్టేషన్లు లో ఆపాలని కోరారు. మామిడి పండ్లు, సపోటా ఈ ప్రాంతం ప్రసిద్ధి గాంచిందని, ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగస్టు నెలల్లో మామిడి పండ్లు చిల్లర మార్కెట్ లో కొనేందుకు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు, ప్రజలు రైళ్ల ద్వారానే ఉలవపాడుకు ప్రయా ణాలు కొనసాగిస్తుంటారని, అంతేకాదు ఉలవపాడు మండలం కరేడు సముద్ర తీర ప్రాంతంలో అనేక హేచరీలు కొత్తగా నిర్మాణం అయ్యా యన్నారు. రామయపట్నం ఓడరేవు కూడా పూర్తిగా వస్తోందని ఈ పరిస్థితుల్లో ఉలవపాడు రైల్వే స్టేషన్‌కు ప్రయాణికులు రాకపోకలుతో పాటు, రవాణా సరుకు రవాణా కూడా పెరుగుతుందని, వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.